

సముద్రం మీంచి విస్సురుగా వీస్తోంది గాలి...
కెరటాల గలగల చప్పుళ్ళు...
నిశ్శబ్దంలో ఆ ఘోష...
ఒంటరిగా వింటే తప్ప తెలీదు — ఆ నాదంలోని విషాదం..



కథల పోటీలో
మూడవ బహుమతి
రూ.1,500/-
పొందిన కథ


ఎల్.వి.సౌదామిని

విరిగిన మనసుకు... పగిలిన హృదయానికి ప్రతీక...సాగరం! ఆనందం వచ్చినా... అల్లకల్లోలం చెలరేగినా ఆపుకోలేని మనిషి భావాలకు అద్దం పడ్తుంది — సముద్రం.

అయినా— తుఫాన్ ముందు ప్రశాంతత... గంభీరత సముద్రానికే పరిమితం కాదు. మనిషికీ అతీతమేనేమో!

జరీ ఉత్తరీయాన్ని భుజాల నిండా కప్పుకొని రెండు చేతులూ కట్టుకొని సముద్రపు ఒడ్డున నిలబడి... ఆ సముద్రం వైపు తదేకంగా చూస్తున్నాడు — రామశాస్త్రి.

కట్టుకున్న తెల్లటి గ్లాస్కో పంచె కుచ్చిళ్ళు గాలికి అటూ ఇటూ కదుల్తున్నాయి...

మనిషి చలనరహితుడుగా వున్నాడు. తెల్లగా, దృఢంగాగల ఆస్థురద్రూపి.. అలా నిటారుగా.. నిస్తేజంగా.. ఇసుకలో శిలలా నిలబడిపోతే అప్పుడప్పుడూ అటూయిటూ పోతున్న జాలర్లు.. "శాస్త్రులుగారు జపంలో వున్నారేమో" అనుకుంటూ పక్కకు వెళ్లిపోతున్నారు.

కానీ.. రామశాస్త్రి మెదడులో హోరు.. గుండెల్లో విన్పించని ఘోష.. హృదయ సముద్రంలో ఎగసి పడుతున్న ఆలోచనా కెరటాలు..

పెనుగాలిలా వీస్తున్న భార్య మాటలు.. మనసులో మళ్ళీ మళ్ళీ ప్రతిధ్వనిస్తున్నాయి..

'నల్లటి మేఘాలు ఆకాశాన్ని కమ్ముకున్నంత మాత్రాన.. దాని నిర్మలత.. స్వచ్ఛత.. మాసిపోతుందంటారా!.. పెళ్ళి కాకముందు అతన్ని నా ఆలోచనల్లో నిలుపుకున్నంత మాత్రానే నేను అపవిత్రురాలినయి పోతానా?.. అందుకు శిక్షగా మీరీ నిర్ణయం చేయడం.. మీకిది న్యాయం కాదండీ...!

రామశాస్త్రి మనసు ఆమెను తిరిగి అర్థాంగిగా స్వీకరించటానికి మనస్కరించడంలేదు.

కోనేటి దగ్గర తన భార్య అతనితో అంటున్న మాటలు అతనికి పదేపదే జ్ఞాపకం వస్తున్నాయి.

నిన్న జరిగిన సంఘటన...

అక్కడ.. అప్పుడు...

* * *

"త్రిపురా.. ఒకసారి ఆలోచించు'..

"ఆలోచించడానికేముంది బావా! అంతా అయిపోయిన తర్వాత నువ్విలా అడగటం భావ్యంకాదు!"

"అంతేనా త్రిపురా.. అప్పుడు మనం కన్న కలలు.. కలసి తిరిగిన చోట్లు.. కళ్ళతో చేసుకున్న బాసలు... చెప్పుకున్న వూసుల్లో కరగించిన వెన్నెల రాత్రుళ్ళు.."

"బావా.. ఇప్పుడు నాకవన్నీ జ్ఞాపకం చేయకు. అదంతా నేను మరచిపోవాలనుకుంటూ మరిచిపోతున్న గతం. తిరిగి నా కళ్ళముందు నిలిపి నన్ను బాధ పెట్టొద్దు... ఇలా నన్ను పిచ్చిదాన్ని చేయకు"

"త్రిపురా.. నువ్వు నన్ను మర్చిపోయావు కదూ!"

"లేదు బావా. నువ్వెప్పుడూ నాకు జ్ఞాపకమే..."

"అబద్ధం.. నీ మనసు మారిపోయింది. అందుకే నన్నో పరాయివాడిలా ఇంతదూరం నిలబెట్టి మాట్లాడ్తున్నావ్.. త్రిపురా.. ప్లీజ్.." ఆమెకు దగ్గరగా జరిగాడు.

"నా...క్క...సా...రి" తమకంతో తాకపోయాడు.

"బావా!" భయంగా అరిచింది.

ఉలిక్కిపడ్డాడు.



స్నానం

కిటికీలోంచి తొంగిచూస్తున్నాడు ముకుందం

"పక్కింటావిడ స్నానం చేస్తుంటే అలా తొంగి తొంగి చూస్తున్నారు సిగ్గులేదు" కోపంగా అంది తాయారు.

"అబ్బే ఏంలేదే. ఆవిడ వాడే సబ్బేమిటో తెలుసుకుందామని అంతే" చెప్పాడు ముకుందం.

—కొమ్మినేని (గుంటూరు)

"నన్నొదిలేయి బావా, ఇప్పుడు నేను వివాహితను. నువ్వన్నట్లు నేను మారిపోయిన మాట నిజమేనేమో.. మనస్ఫూర్తిగానే కాపురం చేస్తున్నానో, మనసు చంపుకుని కాపురం చేస్తున్నానో నాకే తెలీదు. నేనిప్పుడు బ్రతుకుతున్నానో.. జీవిస్తున్నానో నీకు చెప్పటంకష్టం. ఏదీ ఏమైనాగానీ.. పెళ్ళి కాకముందు నన్నడగని కోర్కె... మనం చేయని తప్పు... నాకు పెళ్ళయింతర్వాత నువ్విలా అడుగుతున్నందుకు... అడిగించు కుంటున్నందుకు.. సిగ్గుగా వుంది బావా.. 'నాక్కావ్వుడు నీమీద నాకెంత ఇష్టం, ప్రేమా వున్నా అవన్నీ మానసికమైనవే... శారీరకంగా నా మీద యిప్పుడు నీకే కాదు.. నాకూ అధికారం లేదు. చివరిసారిగా చెప్తున్నా.. నువ్విక" ఏదో అలికిడికి వులిక్కిపడి ఆందోళనగా అటూ యిటూ చూసింది.

అప్పటికే రామశాస్త్రి అంతా విన్నాడు.

వాళ్ళ కంటపడకుండా బైటకొచ్చేసాడు..

ముందు మెదడంతా మొద్దుబారిపోయింది. ఆ తర్వాత మొదలైంది మనసులో అలజడి... ఆమె ఆలోచనలు... సమస్యలు.. పరిష్కారాలుగా నిర్ణయాలు. అన్నీ అతనికి తనే చేసుకుంటున్నాడు.

రామశాస్త్రి నిష్టాగరిష్ఠుడు.

వారి వంశం నిష్ఠవంటిది.


వంశీకులంతా ఘనాపాఠీలే.

తమ తాతలు, తండ్రులు అగ్నిహోత్రులు.

రామశాస్త్రి ఆధునిక విద్యలోబాటు వేదాన్ని పఠించాడు. వేదాధ్యయనంలో అతను చూపిన పట్టుదల.. చేసిన కృషి ఫలితమే ప్రభుత్వం అతనికి బిరుదుతోపాటు సులక్షణమైన ఉద్యోగాన్ని యిచ్చింది. దేవస్థానంలో పండితుడుగా.. వేదశాస్త్రాచార్యుడిగా పేరు ప్రతిష్ఠలు, గౌరవమన్ననలు సంపాదించుకున్నాడు.

చిన్నతనం నుంచి తనకంటూ ప్రత్యేక పద్ధతులు, నిర్దిష్ట అభిప్రాయాలు.. జీవితంపై విశిష్టమైన సిద్ధాంతాలను ఏర్పరచుకుంటూ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని సంతరించుకున్న మనిషి—రామశాస్త్రి

మౌనం—ప్రశాంతత—గంభీరతకు మారుపేరులా



వుంటాడు. కళ్ళలోకాంతి.. ముఖంలో వర్చస్సు. వదనంలో వికాసం. జపతపాలవల్లే కావచ్చు. లేదా ఆత్మ పారిశుధ్యంవల్లే కావచ్చు.

బాల్యం తర్వాతగాని... యవ్వనంముందుగాని అతడు ఏ కన్నెపిల్లవైపు చూసినా ఆమెపై "ఆ"ఊహ(గానీ, ధ్యాసగానీ కల్గేదేకాదు. మానసికంగా వాళ్ళని తలచుకొనిగానీ... శారీరకంగా కలుసుకొనిగానీ అతను ఏనాడు వ్యభిచరించలేదు.

అటువంటిది – పెళ్ళిచూపుల్లో (త్రిపురను చూసిన తర్వాత ఆమెని భార్యగా మనస్ఫూర్తిగా అంగీకరించా ల్సించింది.

వివాహం తర్వాత... మొదటిరా(త్రి మర్నాటి ఉదయం... మొట్టమొదటిసారిగా తృప్తిగా... హాయిగా నవ్వుకున్న నవ్వు... అదీ పలువరుస కన్పించనంత నిశ్శబ్దంగా.. నిండుగా..

ఆ భావాన్ని ఏనాడూ భార్యకు చెప్పలేదు. భార్యతో చిలిపి చేష్టలు.. సరసం పేరుతో మీద పడటాలు.. వూరింపులు.. కవ్వింపులు.. అలా (ప్రవర్తించడు.

భార్యంటే గౌరవం వున్నది. ఆరాధన వున్నది. ఆమె అంటే హృదయం నిండా అనురాగం వున్నది. వీటన్నిటికి కారణం – ఆమె రూపం – స(త్ప్రవర్తన.

కానీ ఈరోజుతో అవన్నీ నీటిలో కొట్టుకుపోయాయే..

ఆమె వ్యభిచారి..

మానసిక వ్యభిచారి..

అటువంటి భార్యతో తను ఇక కలవలేడు..

మనసు చంపుకుని ఆమెతో కాపురం చేయడంకన్నా... మనస్ఫూర్తిగాఆమెను ఆమె దారికివదిలేయటమే ఉత్తమం...

అయితే మనసు చేసిన తప్పుకు శారీరకంగా ఆమెని హింసించడం అన్యాయం. అందుకే ఆమె జీవితానికి సరిపడ ఆస్తిని ఆమెపేర రాసి దానికి విడాకులప(త్రం జతచేసి ఇచ్చాడు.

ఆ రోజు సాయం(త్రం...

* * *

"ఇది...ఇ..దేం..టండీ" (త్రిపుర గొంతు సన్నగా వొణికింది.. ఆమె చేతుల్లో కాగితాలు...

"నేనంతా విన్నాను. నిన్న కోనేటి దగ్గర మీ సంభాషణ. ఇది నా స్థిర నిర్ణయం. పెద్దలు చెప్పి మారేయిపండటం కాదు. ఇక నీకిక్కడ స్థానంలేదు. నీకు నీకోసం.. నీ జీవితంకోసం నీ పేర రాసాను, ఈ ఆస్తిని. ఎందుకో తెలుసా?

పెళ్ళయి ఐతిస్వల్ప కాలమే అయినా నువ్వు నాతో కలిసి జీవించినందుకు... సహధర్మచారిణివని నమ్మి నేను నీతో కలిసి కాపురం చేసినందుకు. మరి ఇప్పుడు ఎందుకు వదిలిపెడుతున్నానో తెలుసా నువ్వొక వ్యభిచారిణివని తెలిసినందుకు." స్నానం చేసిన తడిజుట్టును దులుపుకుని ముడివేసుకుంటూ చెప్పాడు.

అయిగా తిరిగి... తన కాలిగోరును సైతం చూడటం ఇష్టపడని భర్త యింత మెత్తగా... కర్కశంగా... మాట్లాడ్తుంటే (త్రిపుర మనస్సు భగ్గున మండింది. మగాడి దురహంకారంపై కసి, కోపం పుట్టుకొచ్చాయి.

కానీ అంతలోనే... అసహాయత... బేలతనం... భర్తనిర్ణయం విన్న తర్వాత ఆమెకి బాధ ఏడ్పు రెండూ కలిగినాయి.

అన్యాయం అంటూ ఆ(క్రోశించింది ఆమె మనసు.. "ఇది అన్యాయమండీ... నాకింత (ద్రోహం చేస్తారా!.. నేనేపాపం ఎరుగను... ఈ వేదశా(స్త్రాల (ప్రమాణంగా... చె..."

"(త్రిపురా" గర్జించాడు.

తెల్లగా స్ఫటికంలాంటి ఆ కళ్ళలో ఎ(ర్రజీరలు. పెదవులు బిగపట్టిన కోపం గొంతులో నిండిపోయిందేమో.. కంఠనరాలు బిగుసుకున్నాయి.

(త్రిపుర బెదిరిపోయింది.

రెండు నిముషాల్లో కోపాన్ని ని(గ్రహించుకుంటూ చెప్పాడు.

"నీ దృష్టిలో వ్యభిచారం అంటే శరీరానికి సంబంధించిందేనేమో కానీ నా దృష్టిలో అలాకాదు. ఇన్నాళ్ళూ నీ మనస్సు తెలియక నీతో చేసిన కాపురానికి నామీద నాకే అసహ్యం కలుగుతోంది. తెలిసిం తర్వాత కూడా నీతో కలసి కాపురం చేస్తే...

(బతికుండగానే నరకంలో పాతుకుపోతున్న కఠినశిక్షను నేనుఅనుభవించలేను. నువ్వు వేదాలమీద (ప్రమాణం చేస్తే సహించి.. ఆపై నమ్మి నిన్ను స్వీకరిస్తానని అనుకోవడం అవివేకం.

లంకలో రావణుడితో అన్నాళ్ళు సీత వొంటరిగావున్నా రాముడు ఆమెని తిరిగి అర్థాంగిగా స్వీకరించింది ఆమె కేవలం శారీరకంగా పవి(త్రురాలని మా(త్రమే కాదు. మానసికంగా కూడా ఆమె నిప్పులాంటిదే. సీత రావణున్ని అంగీకరించనిది కేవలం శారీరకంగానే కాదన్న నిజాన్ని తెల్సుకో.."

నుదుటిపైన విభూతిరేఖలు దిద్దుకుంటూ చందనం బొట్టుపెట్టుకొని సంధ్యావందనం కోసం ఎప్పటిలా మామూలుగా సము(ద్రానికి బయల్దేరబోతున్నాడు.

నోటమాట రానిదానిలా చూస్తోంది (త్రిపుర. ఎన్నో మాట్లాడాలని... ఎదురుగా నిలబడి వాదించాలని వుంది.

కానీ... భర్త స్థిర నిశ్చయం. గంభీర వదనం... ఆమె నోటిని కట్టేస్తున్నాయి.

"నేను తిరిగి వచ్చేలోపు... నువ్వు నాకంట పడకూడదు..." హెచ్చరికగా ఆజ్ఞాపించాడు.

"ఏ..మండీ.."

కదలబోతున్న అతను ఆ పిలుపుకు ఆగిపోయాడు వెనక్కి తిరగి చూడడంలేదు,

"ఏమండీ... ఇది అన్యాయమండీ. నల్లటి మబ్బులు ఆకాశాన్ని కమ్ముకున్నంత మా(త్రాన దాని నిర్మలత, స్వచ్ఛత మాసిపోతుందంటారా? పెళ్ళి కాకముందు అతన్ని ఆలోచనల్లో నిలుపుకున్నంత మా(త్రానే నేను అపవి(త్రురాలి నయిపోతానా? అందుకు శిక్షగా మీరీ నిర్ణయం చేయడం.. మీకిది న్యాయం కాదండీ..." ఆమెకి దుఃఖం ఆగడంలేదు.

మౌనంగా వింటున్నాడు.

"పెళ్ళికి ముందు... పెద్దలు కలిపిన వరుసలే... అతనిపై నేపెంచుకున్న వూహలకి కారణాలు. అతడు నాకు, తెలియకపోయివుంటే.. మానసికంగా అతన్ని తలచుకోవల్సిన అవసరం వుండేది కాదేమో. హద్దులు లేని మనసు ఎటు విహరించినా.. నేను మా(త్రం నైతికంగా దిగజారలేదండీ.. పెద్దవాళ్ళ మాట పట్టింపులు.. పంతాలతో ఆ కథ అక్కడే ఆగిపోయింది. అంతటితో అదీ అయిపోయింది."

"మీతో వివాహం అయింతర్వాత అతను జ్ఞాపకం వచ్చేవాడేగానీ.. మానసికంగా కూడా.. అతనితో నేనెప్పుడూ... ఈ వాక్యనిజాన్ని నమ్మండి..." కట్టలు (తెంచుకుంది దుఃఖం.

"(త్రిపురా.. నా నిర్ణయం మారదు అంతే"



## పళ్ళు

"అదేవిటండీ మీ పళ్ళన్నీ కట్టుడుపళ్ళా. అప్పుడే అన్ని పళ్ళూ ఎలా వూడిపోయాయి" అడిగింది భార్య నాగమణి భర్తని.

"ఇప్పుడేవిటీ? అవన్నీ నేను కాలేజీలో చదువుతున్నప్పుడే వూడిపోయాయిలే" చెప్పాడు భర్త.

—డి. సత్యమూర్తి (అమలాపురం)



ఇచ్చితంగా వున్నాయి మాటలు... స్థిరంగా వుంది కంఠం.

ముందు కెళ్ళిపోతున్నాడు.

పర్ణశాలలాంటి ఆ కుటీరంలోంచి బైటకొచ్చింది... ఆందోళనగా చూస్తూ... ఆత్రంగా అతని వెనకే పరిగెత్తింది.

"వొక్క నిముషమండీ..." దుఃఖాన్ని ఆపుకుంటూ అడిగింది.

ఆ అర్థింపుకు తిరిగి ఆగిపోక తప్పలేదు.

కప్పుకున్న కొంగు సరిచేసుకుంటూ... తలవంచుకుని మెల్లగా కళ్ళెత్తి భర్తవైపు చూసింది.

సూటిగా తనకేసి చూస్తున్న అతని చూపులు స్థిరంగా వున్నాయి. తన నిర్ణయాన్ని మార్చుకోడన్న సంగతి ఆమెకీ తెల్సు. అయినా ఏదో ఆశ... ఆమెని మాట్లాడిస్తోంది.

"సరే.. మీ నిర్ణయమే సరియైనదని నేనూ ఒప్పుకుంటున్నా. కాదోమాట. చల్లని సాయంకాలం ప్రశాంత వేళలో.. సంధ్యావందనంలో పవిత్రంగా జపించే గాయత్రి ధ్యానం ముందు వొకసారి మీరు జ్ఞాపకం చేసుకోండి. శారీరకంగా కాకపోయినా మానసికంగా మీరెప్పుడూ ఎక్కడా ఎవ్వరితోనూ వ్యభిచరించలేదన్న నిజాన్ని రుజువు చేసుకోండి... మీ మీద నాకు పూర్తి నమ్మకం, మీ మాటమీద కొండంత విశ్వాసం వున్నది. ఆ తర్వాత కూడా మీ అభిప్రాయం అదే అయితే, మీ నిర్ణయాన్ని నా శిరసువంచి అంగీకరించి వెళ్ళిపోతాను.." చెప్పింది.

ఆమె ఆవేదన గాలిలో కలిసిపోయింది. రామశాస్త్రి చెవికి సోకలేదు.

సూర్యాస్తమయం అయిపోతోంది.

సముద్రతీరాన... ఆసనం వేసుకుని కూర్చున్నాడు.

గాయత్రిమీద ధ్యానం నిమగ్నం కావడంలేదు.

త్రిపుర అడిగిన మాటలే మనసులో మెదుల్తున్నాయి.

తానెప్పుడూ ఏ అమ్మాయిని తలచుకున్న జ్ఞాపకంలేదు. వూహలో కూడా తాను ఏ అమ్మాయితోనూ... మూసుకున్న కళ్ళు తెరిచాడు.

అంతెత్తున లేచి విరిగి పడిపోయింది కెరటం.

ఆ కెరటం అంచున ఒక స్త్రీ ఆకారం...

సముద్రం వైపు పరిగెత్తుతున్నది.

తరుముకొస్తున్నట్టు పరిగెడుతున్న ఆ ఆకారం.

నిముషాల్లో సముద్రంలో కలిసిపోబోయింది.

ఆమె ఆత్మహత్య చేసుకోబోతోంది..

కళ్ళముందే ఆత్మహత్య! రామశాస్త్రి తటాల్న లేచి నిలబడ్డాడు.

బలంగా.. వేగంగా.. పరుగుతీస్తూ...

"ఆగు.. ఆగిపో" గట్టిగా అరిచాడు.

వెనక్కి తిరిగి చూసిందే తప్ప ఆమె తన ప్రయత్నాన్ని ఆపకుండా వెంటనే సముద్రంలోకి వెళ్ళిపోయింది.

మరుక్షణంలో అక్కడికి చేరిన రామశాస్త్రి ఆందోళనతో ఆదుర్దాగా నీళ్ళవైపు...

నల్లటిజుట్టు నీళ్ళపై తేలుతోంది. గభాల్న అవైపు దూకాడు. కొన్ని నిముషాల్లో ఆమెని భుజాన వేసుకొని ఒడ్డుకొచ్చి పడ్డాడు.

ఆమె జాలరి పడుచుపిల్ల.

తాను సమయానికి ఆదుకోకపోతే చచ్చిపోయేదే.

ఆత్మహత్య ఎంత పాపం.. "శివ.. శివ" అనుకున్నాడు.

చలికాలపు సాయంత్రం.. తడిసిన శరీరం

ఆమె వణికిపోతూంది శరీరం బిగుసుకుపోతోంది.

చుట్టూ చూశాడు మనిషి జాడే లేదు.

దూరంగా కన్పిస్తున్న గుడిసెలోకి మోసుకెళ్ళాడు..

పివస్త్రని చేసి.. కాళ్ళు చేతులూ రుద్దుతున్నాడు..

వేడి పుట్టాలని.. బతికించాలని..!

ఆమెని రక్షించాలని వుద్దేశ్యం నుంచి... అతని ప్రమేయం లేకుండానే మరో ప్రయత్నం జరిగిపోయింది.

అతనిలో నిగ్రహమంతా ఏమైపోయిందో ఏమో!

* * *

రామశాస్త్రి మెదడు మొద్దుబారిపోయింది. ఇసుకలో వొక్కొక్క అడుగు వేసుకుంటూ బరువుగా కదుల్తున్నాడు.

మనిషిలో తెచ్చిపెట్టుకున్న గంభీరత...

అతని ముఖంలో ఏ భావము లేదు.

ఇంటికి చేరుకున్నాడు.

అతన్ని చూడగానే లేచి పక్కగా నిలబడింది త్రిపుర.

మెడ తిప్పి ఆమెవైపు చూశాడు.

భుజం నిండా కప్పుకున్న కొంగు సరిచేసుకుంటూ కళ్ళు వాల్చుకొని వొద్దికగా నిలబడ్డ భార్యవైపు తదేకంగా చూస్తున్నాడు.

శారీరకంగానే వ్యభిచరించిన తను... కేవలం మనసులో ఎప్పుడో మరో మగాణ్ణి తలచుకున్నందుకు ఆమెని వ్యభిచారి అనేందుకు తను అర్హుడా!

ఇప్పుడు తను అపవిత్రుడు. వ్యభిచరించినందుకు కాదు.. తిరిగి త్రిపురతో కలిసి కాపురం చేసేందుకు...

తనపాపం ఎలా పోగొట్టుకోవాలి!

గంగలో మునిగితే తప్ప ఈ మలినం పోదా?

కాదు..

తను పవిత్రుడు కావాలంటే త్రిపురను తాకాలి. ఆమె క్షమిస్తే తను పునీతుడే.

అతి దగ్గరగా... ఎదురుగా నిలబడ్డ రామశాస్త్రిని చూసి వులిక్కిపడింది త్రిపుర.

తలెత్తి భర్తవైపు చూసింది.

"త్రిపురా! నన్ను క్షమించగలవా!" అంటున్నాయి అతని పెదవులు.

ఆమె హృదయంలో ఆనందం పుష్పంలా విచ్చుకొచ్చింది.

సంతోషంతో ఎగిసిపోతోంది .. ఎద..

మాటరాక ఉక్కిరిబిక్కిరై పోతోంది.

రామశాస్త్రి చెప్పాడు.. "త్రిపురా నన్ను.. నీ భర్తగా స్వీకరించగలవా?" అర్థింపులో తప్పును కూడా గంభీరంగా వొప్పుకుంటున్నాడు.


"అంత మాట అనకండి"... ఆమె అనలేదు. భర్తను దరిచేర్చుకుని గుండెకు హత్తుకుంది.

ఆపుకోలేని ఆనందభాష్పాలు అతనిపై రాలాయి.

పెనవేసుకుంటూ ఆమె వొడిలో సేద తీర్చుకుంటున్న రామశాస్త్రి మనసు ప్రశాంతంగా... హాయిగా వుంది.

తన జీవితాన్ని ధన్యం చేసిన ఈ దేవతను తన గుండె గుడిలో జన్మంతా పూజించుకోవాలనుకున్నాడు.

బిగపెట్టుకున్న వూపిర్ని వొక్కసారిగా వదిలింది గాలి.. మసక చీకటిని మింగేసి తెల్లటి వెలుగును పర్చుతున్నది.. వెన్నెల..



పేపరు

"రోజూ పొద్దున్నే వాళ్ళింటికి వెళ్ళి పేపరు చదవడం ఏం బావుంటుంది చెప్పండి. అదేదో మనింటికే తెప్పించుకోకూడదా?" అంది అండాళ్ళు.

"ఛీ. ఛీ. వాళ్ళ పేపరు మనింటికి తెప్పించుకోవడం ఏం బావుంటుంది?" తడుముకోకుండా అన్నాడు కామేశం.

—కొమ్మినేని (గుంటూరు)





## సత్కర్మ ప్రసిద్ధి

## యయాతి పతనం

"మనం చేసిన పుణ్యకార్యాలు మనం పూర్తిగా మరచిపోవాలి. మనం చేసిన పాపకార్యాలను మాత్రం బాగా గుర్తుంచుకోవాలి" అన్నాడు శుకమహర్షి.

నేను పుణ్యకార్యాలు చేశాను అన్న అహంత మనిషిని అధఃపాతాళానికి తొక్కుతుంది.

'బిచ్చగాడికి నీవిచ్చిన పైసా నీ డైరీలో లెక్క వ్రాసుకోవద్దు' అని రామకృష్ణ పరమహంస ఉపదేశించాడు.

మనం పుణ్యం చేస్తే అది కృష్ణార్పణమవుతుంది, కాని మన పాపాన్ని ఆ భగవంతుడు ముట్టుకోడు. అందుచేతనే మనం చేసిన పాపాలను మనమే గుర్తుంచుకోవడం మంచిది. చేసిన పాపాలకు ఈ జన్మలో పరిహారం చేయగలిగితే చేసి పోవాలి. లేకుంటే వాటిని తీర్చుకొనడానికి మరో 'జన్మ ఎత్తకతప్పదు.

జపమాలను తిప్పుతూ ఎన్ని ఆవృత్తులయిందో మనం లెక్కపెట్టుకోవడం అనవసరం. లెక్కించుకొనేవాడు ఆకృష్ణభగవానుడే. దాత తన దానాలను ఏకరువు పెట్టడంవల్ల జపించేవాడు తన జపాలను లెక్కకట్టుకోవడంవల్ల ఫలితం వాళ్ళకు దక్కకుండా పోయే ప్రమాదం ఉంది. మనం చేసిన పుణ్యాలనుగానీ పాపాలనుగానీ సర్వాంతర్యామి సర్వద్రష్ట అయిన ఆ భగవంతుడు మరచిపోడు.

అనేక పుణ్యకార్యాలు చేసి యయాతి మహారాజు మహాపుణ్యాత్ముడనిపించుకొన్నాడు. ఆ పుణ్యబలంతోనే అతడు సశరీరంగా స్వర్గానికి విజయం చేశాడు. ఇంద్రుని సింహాసనం అధిష్ఠించాడు.

ఇంద్రుడు చిక్కుల్లో పడ్డాడు. అతనికి ఏ గతీ తోచలేదు. బృహస్పతి దగ్గరికి వెళ్ళి గోడు వెళ్ళబోసుకున్నాడు.

"ఇంద్రా! నీవు యయాతి దగ్గరకి వెళ్ళి అతడు భూలోకంలో ఉన్నపుడు ఏయే పుణ్యకార్యాలు చేశాడో అడిగి తెలుసుకో. ఎంతటి మహాపుణ్యం చేసి అతడు స్వర్గాధిపత్యానికి వచ్చాడో తెలుసుకోవడం నీకు మంచిది" అని చెప్పి పంపించాడు బృహస్పతి.



గురువు చెప్పినట్లుగా చెయ్యాలి గదా! ఇంద్రుడు వినయంతో చేతులు జోడించుకుని యయాతి కూర్చున్న సుధర్మాస్థానానికివచ్చాడు. అప్పుడు యయాతి ప్రసన్న చిత్తుడై వున్నాడు. వైరభావం మరచివచ్చిన ఇంద్రుణ్ని తన ప్రక్క పీఠం మీద కూర్చోమన్నాడు.

ఇంద్రుడు నింపాదిగా వినయంగా అడిగాడు.

"మహానుభావా! మీరింతటి గొప్పపదవికి రాగలిగారంటే భూలోకంలో మీరెన్నో పుణ్యకార్యాలు చేసి ఉండాలి. అవేవో తెలుసుకొనేందుకు కుతూహలపడుతున్నాను".

వినేవాడు ఓపికగా వినాలేగానీ తమ గొప్పలు ఎంతసేపయినా ఏకరువు పెట్టే మహానుభావులు లోకంలో కోకొల్లలు.

యయాతి అలాంటి దాంభికుడు కాకపోయినా తాను చేసిన పుణ్యవిశేషాలన్నీ పూసగ్రుచ్చినట్లు వర్ణించి చెప్పాడు. ఆ చెప్పడంలో అహం పొంగిపొర్లింది. నా అంత పుణ్యం చేసినవాడు లోకంలో మరొకడు లేడని ఇంద్రుడికి తెలియచెప్పాడు.

దాని ఫలితంగా అతని పుణ్యాలన్నీ క్షణంలో క్షయమై పోయినై. వెంటనే స్వర్గధామం నుంచి భూలోకంలోకి పతనమయినాడు.

సంసారాన్ని స్మరించడంవల్ల కలిగేది దుఃఖం, దాన్ని విస్మరించడంవల్ల కలిగేది సౌఖ్యం. జీవుడు పరమాత్ముని సనాతనమైన అంశం. ఈ అంశమాత్రుడైన జీవుడు సనాతనుడైన పరమాత్ముణ్ని మరచిపోయి సంసారంలో పడి దుఃఖిస్తుంటాడు.

సత్కార్యాల ప్రసిద్ధి పుణ్యాన్ని నష్టపరుస్తుంది. దురభిమానం పిశాచంలాగా పట్టి పీడిస్తుంది.

మనం చేసిన పుణ్యకార్యాలను గోప్యంగా ఉంచుకోవాలి. లేదా మరిచిపోవడం మరీ మంచిది. వాటిని బహిరంగపరచుకోటానికి ప్రయత్నించకూడదు.

మట్టిలో గోప్యంగా దాగివున్న విత్తనం అనుకూల వాతావరణం వచ్చేసరికి మొలకెత్తుతుంది. తర్వాత పుష్పఫలశోభితమై చరితార్థమవుతుంది.

మన సత్కర్మలు ఇతరులు ప్రశంసించడానికి కాదు భగవంతుడు ప్రసన్నుడు కావటానికి. అందుచేతనే వాటిని మనం మరిచిపోవాలన్నాడు శుకుడు. దీనినే అమానిత్వమంటారు.

వెన్నెట్లోంచి పిల్లగాలులు మోసుకొచ్చే మాలతీ సుమాల పరిమళాలు గుబాళింపులతో నిండిపోయింది ఆ కుటీరం.

*   *   *   *

అప్పుడప్పుడూ, ఆత్మహత్య చేసుకోబోయిన ఆ పల్లెపడుచు కన్పిస్తూనే వున్నది.

ఆమెను చూస్తూనే రామశాస్త్రి కళ్ళు భూమిలోకి కూరుకుపోతాయి. గుండె దడదడ లాడుతుంది. ముఖంలో రంగులు మారిపోతాయి.

ఒక తప్పుకు అయిన జ్ఞానోదయానికి మాత్రం అతని ముఖం వికసిస్తుంది.

కృతజ్ఞతగా ఆ పల్లెపడుచువైపు చూడబోతాడు. ఆమె నవ్వుతూ చిటికెలో అదృశ్యమైపోతుంది.

ఆమె నవ్వు ఎందుకో రామశాస్త్రిని కలచివేస్తూంది.

భార్యాభర్తల మధ్య సంభాషణ విన్నదానిలా, సంఘర్షణ కన్నదానిలా వొక విచిత్రమైన అనుభూతి.

ఓ రోజు త్రిపుర ఆ పల్లె పడుచుతో మాట్లాడుతుండగా చూశాడు...

"నా కాపురం నిలబెట్టావ్" అంటోంది త్రిపుర..

పల్లెపడుచు ఏమో చెపుతోంది.

అతని చెవులకు ఇంకేమీ విన్పించడంలేదు.

అంతా మాయలా వుంది.

మనోహరంగా వుంది.

ఇంత గొప్ప త్యాగానికి తాను అర్హుడేనా? అని ప్రశ్నించుకున్నాడు.

జీవితాంతం ఈ ప్రశ్న ప్రశ్నలాగానే వుండిపోతుందేమో!

*